## గోవిందరాజు జన్మదినోత్సవం సందర్భంగా బిజేపి నాయకుల సన్మానం

మడకశిర జనవరి 01 ప్రభాతవార్త;




గోవిందరాజును సన్మానించిన బిజేపి నాయకులు

మడకశిర నియోజకవర్గం రోళ్ల మండలంలోని కొత్త తిరుపతి శ్రీదేవి శ్రీగోదాదేవి సమేత శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు గోవిందరాజు జన్మదినోత్స వం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలను జరిపించారు. బిజేపి రాష్ట్ర కిసాన్ మోర్చా జోనల్ ఇంఛార్జ్ ఎస్. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బిజేపి నాయకులు గోవిందరాజును శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. గోవిందరాజు జన్మదినోత్స వం మరియు నూతన సంవత్సరం కావడంతో ఆయన జన్మదినోత్స వానికి మరింత ప్రత్యేకత సంతరించుకొంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కెఆర్వి. గుప్తా, లెంకప్ప, దొడ్డరంగేగౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఇంకను పలువురు అభిమానులు భక్తులు గోవిందరాజుకు జన్మదిన శుభాకాంక్షలతో పాటు నూతన సంవత్స ర శుభాకాంక్షలను ప్రత్యేకంగా తెలియజేశారు.

## అంగరంగ వైభవంగా అనంతరాజు జన్మదిన వేడుకలు

మడకశిర జనవరి 01 ప్రభాతవార్త;



కేక్‌ను కట్ చేస్తున్న అనంతరాజు



అనంతరాజును గజమాలతో సత్కరించిన అభిమానులు

రోళ్ళ జడ్పిటీసి సభ్యులు బి. అనంతరాజు జన్మదిన వేడుకలను రోళ్లలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. అనంతరాజు పుట్టినరోజు నూతన సంవత్స రం ప్రారంభం రోజైన జనవరి 1వతేది కావడంతో అనంతరాజు జన్మదిన వేడుకలు మరింత ప్రత్యేకతను సంతరించుకొంది. అనంతరాజు రోళ్ళలోకి అడుగు పెట్టగానే జై అనంతరాజు జైజై అనంతరాజు అంటూ నినాదాలు చేస్తూ ఆయన అభిమానులు గజమాలతో ఆయన్ను ఘనంగా సత్కరించారు. జై అనంతరాజు జైజై అనంతరాజు అనే నినాదాలతో రోళ్ళ మార్మోగిపోయింది. రొళ్ల మండలంలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేకంగా పూజలు జరిపించి కేక్‌ను కట్ చేసి జన్మదిన వేడుకలను ఎంతో ఘనంగా జరుపుకొన్నారు. కేక్‌ను అభిమానులందరికి పంచిపెట్టారు. ఆయన అభిమానులు రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో గుడిబండ జడ్పిటీసి భూతరాజు, కొంకల్లు శివకుమార్, లాయర్ రంగనాథ్, నాగరాజు, భోజేగౌడ, చంద్రప్ప, కాంతరాజు, రాజు,రవి, నాగేష్, నాగేంద్ర, గోవిందరాజు, గౌడనహల్లి మాలేగౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అయ్యప్పస్వామి రథోత్సవం

అగళి, జనవరి 1 ప్రభాతవార్త



రథాన్ని లాగుతున్న స్వాములు

అయ్యప్పస్వామి రథోత్సవాన్ని మాలలు ధరించిన స్వాములు బుధవారం ఘనంగా నిర్వహించారు. అయ్యప్పస్వామి విగ్రహం తోపాటు గణపతి, సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాలకు తెల్లవారు జామునుంచే అభిషేకాలు నిర్వహించారు. గత రెండు రోజులుగా మాలలు ధరించిన స్వాములు, మామిడి అరటి తోరణాలతో అగళి పుర వీధులను అలంకరించారు. అయ్యప్పస్వామి రథాన్ని వివిధ రకాల పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. విద్యుత్ దీపాలతో కలకలలాడాయి. అయ్యప్ప మాల ధరించిన జడ్పిటిసి ఉమేష్, మిగతామాలలు ధరించిన స్వాములతో రథాన్ని లాగారు. ఈ రథోత్స వం శంకరేశ్వరస్వామి గుడి నుంచి ప్రారంభమై అగళి పుర వీధుల్లో తిప్పారు. 41 రోజులపాటు అయ్యప్ప మాలను ధరించిన స్వాములు, అయ్యప్ప స్వామిపై పాటలు పాడుతూ నృత్యం చేసిన దృశ్యం భక్తులను ఆకట్టుకుంది. ప్రతి ఇంటి వద్ద స్వామి రథోత్స వం వస్తుందని, శోభాయమానంగా అలికి ముగ్గులు వేశారు. స్వాములపై నీళ్లను వేశారు. రథోత్స వం సందర్భంగా మహా మంగళహారతిని భక్తులు స్వీకరించారు. రథోత్స వం పూర్తి అయిన వెంటనే రాత్రి శంకరేశ్వరస్వామి ఆలయం వద్ద అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. పడిపూజ సందర్భంగా గణపతి, అయ్యప్ప స్వామి, సుబ్రహ్మణ్య స్వాములను అరటి గెలలతో వారికి గుడులను అలంకరించి 18 మెట్లను నిర్మించారు. రాత్రంతా అయ్యప్ప స్వామి భజనలను కీర్తలను చేసి 18 మెట్లకు హారతులను పట్టారు. అభిషేకాలు, మహా మంగళహారతి అనంతరం హాజరైన భక్తులకు స్వాములు అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు.

## ద్విచక్ర వాహనం ఢీ కొని మాజీ ఎంపిటిసికి తీవ్ర గాయాలు

అగళి, జనవరి 1 ప్రభాతవార్త



ప్రమాదానికి గురైన వ్యక్తిని ఆసుపత్రి వద్ద పరామర్శిస్తున్న దృశ్యం

నూతన సంవత్సరం రోజు తన అభిమాన నాయకులు ఎమ్మెల్యే ఎంఎస్. రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామిని అభినందించడానికి ద్విచక్ర వాహనంలో రామణపల్లి సమీపంలో వెళ్తుండగా అటునుంచి వస్తున్న ద్విచక్రవాహనాలు ఎదురుగా ఢీ కొనడంతో మాజీ ఎంపిటిసి మల్లికార్జునకు కాలుకు, తలకు బలమైన గాయాలు తగిలాయి, అదే విధంగా అటునుంచి వస్తున్న వ్యక్తికి స్వల్ప గాయాలు అయ్యాయి. హుటాహుటిన గాయపడిన మాజీ ఎంపిటిసిని మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించగా, ఆసుపత్రి వద్దకు జడ్పిటిసి ఉమేష్, ఎంపిపి రేణుకా కామరాజు, కన్వీనర్ కుమారస్వామి, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకుమార్, ప్రధాన కార్యదర్శి జయరామ్, సర్పంచు మల్లికార్జున, మాజీ సర్పంచు రవికుమార్, కెంచు యాదవ్, రెడ్డి, కామరాజు, తిప్పేస్వామి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు పరామర్శించి ధైర్యం నూరిపోశారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం కర్ణాటక రాష్ట్రం తుమకూరు ఆసుపత్రికి తరలించారు.

## గుత్తిలో ఘనంగా నూతన సంవత్సవ వేడుకలు



మున్సిపల్‌చైర్‌పర్సన్‌ను సత్కరిస్తున్న దృశ్యం

గుత్తి, జనవరి 1 ప్రభాతవార్త

గుత్తి, గుత్తిఆర్ఎస్ పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో బుధవారం 2025 నూతన సంవత్స ర వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మున్సి పల్‌చైర్‌పర్స న్ వన్నూర్‌బీని కమీషనర్ జబ్బార్‌మియా, మేనేజర్ రాంబాబు, డిఇ హేమచంద్ర, మున్సి పల్ సిబ్బంది ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్‌ను పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించాయి. వైకాపా సీనియర్ నేత క్రషర్ మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపిపి కోన మురళీధర్‌రెడ్డి గృహాల్లో కార్యకర్తలు సందడి చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి విశాలాక్షిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

### - వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ

మడకశిర టౌన్ జనవరి 1 ప్రభాతవార్త



ప్రజలతో నూతన సంవత్సరం వేడుకలు జరుపుకున్న ఎమ్మెల్యే రాజు,మాజీఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,

పట్టణంలోని బాలాజీ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఉదయం నుండి నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు, నాయకులు, అధికారులతో టిటిడి బోర్డు మెంబర్ ,ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు నూతన సంవత్స ర వేడుకలు ఘనంగా జరిగాయి . నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి నాయకులు , కార్యకర్తలు , అధికారులు ఎమ్మెల్యే రాజు ,మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి లకు ఘనంగా సన్మానించి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అందులో భాగంగానే 5 మండల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రముఖ నాయకులకు, పెద్ద ఎత్తున పార్టీల శ్రేణులు, అభిమానులు పలువురు హాజరై స్వీట్లు పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద ఎత్తున పండగ వాతావరణంలా న్యూ ఇయర్ కేకును కట్ చేసి కేకులు, స్వీట్లను అందజేస్తూ ఆనందాన్ని అందరితో పంచుకున్నారు. అనంతరం క్లాస్ వన్ కాంట్రాక్టర్ జయప్పకు ఎమ్మెల్యే రాజు . మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు .నాయకులు కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల కన్వీనర్లు . నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించి ప్రాణాలను రక్షించుకోండి..!

### – డి.ఎస్.పి, వెంకటేశ్వర్లు

మడకశిర టౌన్ జనవరి 1 ప్రభాతవార్త,



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు

మడకశిర స్థానిక పోలీస్ స్టేషన్లో పెనుగొండ డి.ఎస్.పి, వెంకటేశ్వర్లు, అర్బన్ సిఐ, రాగిరి రామయ్య, ముందుగా మడకశిర నియోజకవర్గ ప్రజలందరికీ ఆంగ్ల నామ సంవత్స ర శుభాకాంక్షలు తెలిపారు, ద్విచక్ర వాహన చోదకులు తప్పని సరిగా హెల్మెల్ ధరించి ప్రాణాలను రక్షించుకోవాలని పెనుగొండ డివిజన్ డి.ఎస్.పి, వెంకటేశ్వర్లు . తెలిపారు. బుధవారం పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకర్ల సమావేశంలో పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ: ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాపాయం నుండి రక్షణ పొందాలని ఆయన తెలిపారు, ద్విచక్ర వాహనాలు నడిపినప్పుడు విధిగా హెల్మెట్ ధరిస్తే రోడ్డు ప్రమాదాలు జరిగిన చిన్న చిన్న గాయలతో ప్రాణాలను రక్షించుకునే పరిస్థితులు ఉంటాయన్నారు, ద్విచక్ర వాహనదారులే మాత్రమే కాకుండా వెనుక భాగన కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించాలని అన్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించుకొని తమ ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. హెల్మెట్ భారం కాదని అది మన బాధ్యత అని తెలిపారు. రోడ్డు భద్రతా నిబంధనలను పాటించని వారికి చట్టపరమైన చర్యలతో పాటు. జరిమానా విధించడంతోపాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి లైసెన్స్ రద్దు చేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో అర్బన్ సీఐ,రాగిరి రామయ్య తదితరులు పాల్గొన్నారు,

## మాజీ మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి

అమరాపురం జనవరి 1 ప్రభాతవార్త



మాజీ మంత్రిని కలిసిన దృశ్యం

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరియు మిథున్ రెడ్డిని తిరుపతి యందు వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సర్పంచ్ వాగేష్ కలిసి నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్ర కార్యదర్శి రవిశేఖర్ రెడ్డి కూడా మాజీ మంత్రిని కలిశారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, సత్యసాయి జిల్లా వైకాపా పార్టీ అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ లను కలిసి నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలియజేసినట్లు వారు తెలిపారు. అదేవిధంగా పార్టీ అధికారం కోల్పోయిన సందర్భంగా మడకశిర నియోజకవర్గంలో పార్టీ బలోపేతంతో పాటు ప్రస్తుత స్థితిగతులపై మాజీమంత్రి నాయకులతో చర్చించారు.

## ఎమ్మెల్యేకు, మాజీఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలిపినఅమరాపురం టిడిపి నాయకులు



ఎమ్మెల్యే, మాజీఎమ్మెల్సీకి సన్మానం దృశ్యం

అమరాపురం జనవరి 1 ప్రభాతవార్త

అమరాపురం టిడిపి నాయకులు ఎమ్మెల్యేఎం. యస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలను స్థానిక టిడిపి నాయకులు కలిసి నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలియజేశారు. మండల కన్వీనర్ గణేష్,సినియర్ నాయకులు నరసింహమూర్తి, శివరుద్రప్ప, పట్టణటిడిపి అధ్యక్షుడు నాగరాజు,మారుతిప్రసాద్ ,దాదాపీర్ ,మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, ఎస్. సి. సెల్ నియోజక అధ్యక్షుడు శివకుమార్, టి ఎన్ ఎస్ ఎఫ్ కార్యదర్శి నవీన్, తెలుగు యువత పార్లమెంటు ఉపాధ్యక్షుడు రఘు,టిఎన్ టియుసి ఉపాధ్యక్షుడు గొల్లమారనపల్లి రామచంద్రప్ప, ప్రదీప్ ,యశ్వంత్, బంగారప్ప నాగరాజు,బి.సి.సెల్ ఉపాధ్య క్షుడు మంజుతారక్ ,చన్నప్ప, స్టూడియో హనుమంతు,బంగారుపాలెం తిప్పేస్వామి,మాజీఎం.పి.పి. మీనాక్షి రామిరెడ్డి, మంజునాథ్, అయకట్టు సంఘం అధ్యక్షుడు నరసింహమూర్తి తదితరులు కలిసి నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలియజేసినట్లు వారు తెలిపారు.

## కోర్టులో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

పుట్టపర్తి టౌన్ జనవరి 1 ప్రభాతవార్త



న్యాయవాదులతో కలసి కేకు కట్ చేస్తున్న జడ్జి రాకేష్,జూనియర్ సివిల్ జడ్జి

పుట్టపర్తి జూనియర్ జడ్జి కోర్టులో నూతన సంవత్స ర వేడు కలు ఘనంగా జరిగాయి. బుధ వారం పుట్టపర్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణములో న్యాయవాదులు వేడుకలను పురస్కరించుకొని జూనియర్ సివిల్ జడ్జి రాకేష్ ను ప్రత్యేకంగా ఆహ్వానించి ఆయన చేతుల మీదుగా కేక్‌ను కోయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదులు జడ్జి రాకేష్ కు పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సంవత్స రం ప్రతి ఒక్కరి జీవితం లో నూతన వెలుగులు నింపాలని అందరూ సుఖ సంతోషాలతో పరిఢవిల్లాలని జడ్జి ఆకాంక్షించారు. తదుపరి పుట్టపర్తి బార్ సభ్యులతో జడ్జి ఇష్టాగోష్టిగా మాట్లాడారు. పుట్టపర్తి బార్ రానున్న రోజులలో మరింత వృద్ధి చెందుతుందని తన అభిలషనీయతను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి న్యాయవాదులు నాగమల్లేశ్వర్‌రెడ్డి, నిడిమామిడి శ్రీనివాసులు, రాజేంద్రప్రసాద్‌రెడ్డి, లెక్కల యదుభూషణ్, అథావుర్ రహమాన్, ప్రసాద్, వెంకటరమనప్ప, నాగేంద్రుడు, కృష్ణమూర్తి, చల్లా చంద్రశేఖర్, హరికృష్ణ, ఇందిర, మోనిక, కోర్టు కానిస్టేబుల్స్, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి జిల్లా సమగ్ర శిక్ష ఏపీసీగా డాక్టర్ పి దేవరాజ్ పదవి బాధ్యతలు స్వీకరణ.

కొత్తచెరువు జనవరి 1 ప్రభాతవార్త



సత్య సాయి జిల్లా సమగ్ర శిక్ష ఏపీసీగా పదవి బాధ్యతలు చేపడుతున్న డాక్టర్ పి దేవరాజ్

శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గా డాక్టర్ పి.దేవరాజు బుధవారం బుక్కపట్నం సమగ్ర శిక్ష కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు ముందుగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, జిల్లా విద్యాశాఖ అధికారి జి క్రిష్టప్పను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసే శుభాకాంక్షలు తెలియజేశారురాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్య ఉత్తరుల మేరకు డిసెంబర్ 21వ తేదీన రాష్ట్రంలో ఉన్న 14 అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పోస్టులు కు డిప్యూటేషన్ పై నియామక ఉత్తర్వులు జారీ చేయడం జరిగిన విషయం విధితమే. వీటిలో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా బుక్కపట్నం సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ (ఏపీసి) గా డాక్టర్ పి దేవరాజ్ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు ఆయన గతంలో శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తు, డిప్యూటేషన్ పై సత్యసాయి జిల్లా పుట్టపర్తికి సమగ్ర శిక్ష ఏపీసీగా నియామక ఉత్తర్వులు అందజేసింది , పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయనకు సమగ్ర శిక్ష కార్యాలయ సిబ్బంది ఇన్చార్జ్ సీఎంవో అబ్దుల్ మాలిక్, సూపరిండెంట్ జగదీష్ కుమార్, జి సి డి వో సంపూర్ణ, సమగ్ర శిక్ష కార్యాలయ సిబ్బంది పలు ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయులు తదితరులు మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలియజేశారు.

## కార్యకర్తను పరామర్శించిన రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్

బత్తలపల్లి, జనవరి 1 ప్రభాతవార్త



తెదేపా కార్యకర్తను పరామర్శిస్తున్న రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్

అనారోగ్యంతో బాధపడుతున్న బొమ్మినేని సుధాకర్ ను తెదేపా రాష్ట్ర కార్యదర్శి గోను గుంట్ల విజయ కుమార్ పరామర్శిం చారు. బత్తలపల్లికి చెందిన సుధాకర్ ఇటీవల అనారోగ్యాని కి గురై చికిత్స లు చేయించుకున్నారు. బుధవారం కార్యకర్త ఇంటికి నేరుగా చేరుకొని ఆరోగ్య విషయాలు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన వెంట జూబ్లీహిల్స్ ఇన్చార్జ్ పల్లపోతుల శ్రీరాములు, గడ్డం వెంకటనారాయణ, జాస్తి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## డిఈఓ చేతుల మీదుగా ఎస్టీయు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



డిఇఓ జి.క్రిష్టప్ప చేతుల మీదుగా ఎస్టియు డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం

కొత్తచెరువు జనవరి 1 ప్రభువాతవార్త.

కొత్తచెరువు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎస్ టి యు సంఘం నాయకులు నూతనంగా రూపొందించిన ఎస్టియు( శీగిగీ ) డైరీ ,క్యాలెండర్, 10 వ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను డీఈవో జి.క్రిష్టప్ప చేతులు మీదుగా ఆవిష్కరించారు. ముందుగా జనవరి 1వ తేదీ బుధవారం ఆంగ్ల నూతన సంవత్స రం సందర్భంగా డీఈఓ కార్యాలయంలో డీఈవో జి.కిష్టప్ప ను ఎస్టియు సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలియజేశారు , ఈ సందర్భంగా ఎస్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరి ప్రసాద్ రెడ్డి, చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎస్టియు ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడుతుందని, ఉపాధ్యాయ హక్కుల సాధన కోసం అహర్నిశలు శ్రమించే సైనికుల్లాంటి కార్యకర్తలు ఎస్టియు లో ఉన్నారన్నారు . స్వాతంత్రం రాకపూర్వమే ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఉపాధ్యాయుల శ్రేయస్సు, వారి సమస్యల సాధన కోసం అనునిత్యం లో ఎస్టియు పోరాడుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు అసోసియేట్ అధ్యక్షులు జవహర్, ఉపాధ్యక్షులు లక్ష్మీప్రసాద్, సుధాకర్ జిల్లా కార్యదర్శి సంపత్ కుమార్ రవిచంద్ర పుట్టపర్తి చెరువు మండల అధ్యక్షత కార్యదర్శులు జిల్లా కౌన్సిల్ మెంబర్లు మైనార్టీ కన్వీనర్ ఖలీల్ పాల్గొన్నారు.

## ఉరవకొండ, కౌకుంట్లలో అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు

-భారీ కేక్‌లు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ -నూతన సంవత్సర ఆరంభవేళ అందరికీ మంచి జరుగాలన్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త



ఉరవకొండలో మంత్రి పయ్యావుల కేశవ్‌కు గజమాలతో సన్మానిస్తున్న టీడీపీ నాయకులు



కౌకుంట్ల గ్రామంలో భారీ కేక్‌ను కట్ చేస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

2025 నూతన సంవత్సర ఆరంభ వేడుకలు బుధవారం ఉరవకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంతో పాటు మంత్రి స్వగ్రామమైన పెద్ద కౌకుంట్లలో అంబరాన్నంటాయి. పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌లను రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేక్ కట్ చేయగా పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ శ్రేణులు మంత్రికు గజ మాలలతో సన్మానించి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని వివిధ శాఖల అధికారులు కౌకుంట్లకు తరలివచ్చి మంత్రిను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి కేక్‌లను కట్ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రతి ఒక్కరి ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్స రం ప్రతిఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతదేహంతో వజ్రకరూరు పోలీస్ స్టేషన్ ముందు ధర్నా

-ట్రాక్టర్ ఢీకొని మృతి చెందిన గూళ్యపాళ్యంకు చెందిన వ్యక్తి

-న్యాయం చేయాలంటూ బాధిత కుటుంబం ఆందోళన

ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త



మృతదేహంతో రోడ్డుపై బైటాయించి ధర్నా చేస్తున్న మృతుని కుటుంబ సభ్యులు



మృతుడు సుంకన్న (ఫైల్‌ఫోటో)



ఆందోళనకారులతో మాట్లాడుతున్న సిఐ చిన్నగౌస్

తమకు న్యాయం చేయాలంటూ రోడ్డు ప్రమాదంలో మరణించిన సుంకన్న (55) అనే వ్యక్తి మృతదేహంతో ఆయన కుటుంబ సభ్యులు, సన్నిహితులు బుధవారం వజ్రకరూరు పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. మంగళవారం కొనకొండ్ల గ్రామ శివార్లలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సుంకన్న మరణించగా మరొక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. మృతుని కుటుంబ సభ్యుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...వజ్రకరూరు మండలంలోని గూళపాళ్యం గ్రామానికి చెందిన సుంకన్న, రామకృష్ణ ఇద్దరు కలిసి ద్విచక్రవాహనంలో గుంతకల్లుకు వెళుతూ కొనకొండ్ల శివార్లలో ద్విచక్రవాహనంపై ఆగివున్న సమయంలో వెనుకవైపు నుండి వచ్చిన గుంతకల్లుకు చెందిన ట్రాక్టర్ బలంగా ఢీకొనడంతో ఇరువురూ తీవ్రంగా గాయపడ్డారు. దీంతో స్థానికులు వారిని గుంతకల్లు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సుంకన్న మృతి చెందాడు. బుధవారం ఉదయం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని తీసుకొని వజ్రకరూరు పోలీస్ స్టేషన్ చేరుకొని స్టేషన్ ముందు ప్రధాన రోడ్డుపై మృతదేహంతో బైటాయించి ఆందోళన నిర్వహించారు. ప్రధాన పోషకుడి మృతితో రెక్కాడితేగాని డొక్కాడని తాము దిక్కులేనివారమైనామని పరిహారం ఇప్పించి న్యాయం చేయాలని మృతుని భార్య హుసేనమ్మ, కొడుకు, కుమార్తె విలపించారు. ఆందోళన జరుగుతున్న క్రమంలోనే ఉరవకొండ రూరల్ సీఐ చిన్నగౌస్, వజ్రకరూరు ఎస్ఐ నాగుస్వామి వారివద్దకు వెళ్లి ఘటనపై కేసు నమోదు చేశామని ట్రాక్టర్ యజమానితో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించి మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లారు.

## వ్యాధి నిరోదక టీకాలపై అవగాహన

సత్య సాయి జిల్లా వైద్యము జనవరి 1 ప్రభాతవార్త:



గర్భవతులకు టీకాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పుట్టపర్తి మండల పరిధి లోనిప్రాథమిక ఆరోగ్య కేంద్రం జగరాజుపల్లి నందు గర్భవతులకు, చిన్న పిల్లల కు ఇచ్చు వ్యాధి నిరోదక టీకాలపై అవగాహన కార్య క్రమం బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులు తరచు ఆరోగ్య పరీక్షలు చేయించుకొనవలనని, పౌష్టికాహరము తీసుకొనవలయునని, సకాలములో వ్యాది నిరోదక టీకాలు వేయించుకొని, ఆసుపత్రి లోనే కాన్పు చేయించుకునే విధంగా ఉండాలన్నారు. బిడ్డకు పుట్టిన గంటలోపే తల్లి పాలు పట్టించవలెనని, వ్యాధి నిరోదక టీకాలు సకాలంలో వేయించి పుట్టిన ప్రతి శిశువుఆరోగ్యముగా ఎదిగేలా ప్రతితల్లి చర్యలుచేపట్టుకోవాలన్నారు. అంతేకాకుండా ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనంసాగించాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత శుభ్రత, పరిసరాల శుభ్రత పాటించి, పౌష్టికాహారం తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుంది అని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో సామజిక ఆరోగ్య అధికారి నగేష్, హెల్త్ సూపర్ వైజర్ చంద్రకళ, ఆరోగ్య కార్యకర్త ప్రమీల,ఆశా కార్యకర్త జ్యోతి పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**అగళి, జనవరి 1 ప్రభాతవార్త**

నూతన సంవత్సరం 2025 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వార్త పత్రిక సమస్యలు ఎక్కడుంటే అక్కడ ఉంటుందని, వివిధ వర్గాల ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముందుంటుందన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వార్త పత్రిక అనుసంధాన కర్తగా వ్యవహరిస్తుందని, ప్రజా స్వామ్య పునరుద్దరణకు వార్త పత్రిక చేసిన సేవలను నాయకులు ఈ సందర్భంగా కొనియాడారు. క్యాలెండర్ ఆవిష్కరణలో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షులు కెంచు యాదవ్, ప్రధాన కార్యదర్శి జయరామ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకుమార్, మాజీ సర్పంచు రవికుమార్, రంగనాథ్, జయరామ్, కరియన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

**అగళి, జనవరి 1 ప్రభాతవార్త**



భోజనం చేస్తున్న ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

మండల కేంద్రమైన అగళి ఆదర్శ పాఠశాల హాస్టల్ విద్యా ర్థులతో కలిసి నేలపైనేకూర్చుని ఎమ్మెల్యే ఎంఎస్. రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమ ల తిప్పేస్వామి భోజనం చేశారు. ఈ సందర్భంగా భోజనం తింటున్న సమయం లో ఎమ్మెల్యే, గుండు మల సాంబారు ఎలా ఉందని, కోడిగుడ్డును తింటున్నారా, చికెన్ తింటున్నారా లేదా అని విద్యార్థులను ప్రశ్నించగా విద్యార్థులు సోమవారం, శనివారం, గురువారం రోజుల్లో కోడిగుడ్లను తినమని, చికెన్ ముట్టమని చెప్పడంతో ఎమ్మెల్యే ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కోడిగుడ్లు తినకుంటే మీకు శక్తి ఎలా వస్తుందని, ఎలా చదువుకుంటారని, ఎలా ఆటలాడుతారని, విద్యార్థులను ప్రశ్నించారు. తప్పక అన్ని రకాల ప్రోటీన్లు ఉన్న కోడిగుడ్లను విద్యార్థులు తినాలని, విద్యార్థులకు సూచించారు. హాస్టల్‌లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని వార్డెన్ వినోద, ప్రిన్సిపాల్ జాఫన్‌ను ప్రశ్నించగా 78 మంది ఉన్నారని అందులో 50 మంది దాకా అపార్‌కార్డు చేయించుకోవడానికి వట్టేబెట్ట గ్రామానికి వెళ్లారని తెలపడంతో సదరు విషయాన్ని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, ఫోన్‌లో విషయం కనుక్కోగా అక్కడికి విద్యార్థులు రాలేదని తెలపడంతో అవాక్కయ్యారు. హాజరు పట్టీలో హాజరు వేశారు కానీ విద్యార్థులు ఎక్కడ అని ప్రశ్నించారు. అందుకు ఆపార్ కార్డు చేయించుకోవడానికి విద్యార్థులు వెళ్లారని వార్డెన్ తెలిపారు. వీరి వెంట జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకుమార్, కోడిపల్లి రమేష్, డీలర్ రాజన్న, షౌకతలిఖాన్, రవికుమార్, సర్పంచు నరసింహామూర్తి తదితరులు ఉన్నారు.

## వైసిపి బీసీ సెల్ అధ్యక్షులు నారాయణను అభినందించిన వైసీపీ నాయకులు

### వైఎస్ఆర్సిపి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



బీసీ సెల్ అధ్యక్షులు నారాయణను అభినందిస్తున్న వైసీపీ నాయకులు

**కొత్తచెరువు జనవరి 1 ప్రభాతవార్త.**

ఇటీవల రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీలకు పెద్దపీట వేస్తూ అనేక పదవులు ఇవ్వ దం జరిగింది వాటిలో భాగంగా పుట్టపర్తి మాజీ శాసనసభ్యులు దిద్దు కుంట శ్రీధర్ రెడ్డి కృషి మేరకు కొత్తచెరువు మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ వడ్డే నారాయణ ను జిల్లా బీసీ సెల్ అధ్యక్ష లుగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు వైఎస్ ఆర్సిపి నాయకులు కార్యకర్తలు నారాయణ ని కలసి ప్రత్యేక అభినందనలు నూతన సంవత్సర శుభాకాంక్ష లు తెలియజేశారు ఈ



వైఎస్ఆర్సిపి నూతన క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

సందర్భంగా నారాయణ మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి పార్టీని బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానన్నారు వైఎస్ఆర్సిపి నాయకులు పార్టీకి పూర్వం తీసుకురావడం కోసం ప్రతి ఒక్కరూ అహర్నిశలు కృషి చేయాలి అన్నారు. వైఎస్ఆర్సిపి నూతనక్యాలెండర్ ఆవిష్కరణ కొత్తచెరువు మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి రూపొందిం చిన నూతన క్యాలెండర్ ను వైఎస్ఆర్సిపినాయకులు కార్యకర్తలు పార్టీశ్రేయోభిలాషులు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం క్యాలెండర్‌ను నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు రెడ్డప్ప రెడ్డి, కాపునాడు సంగంఉపాధ్యక్షులు దాల్మిల్ సూరి, సర్పంచ్ భర్త నాగరాజు ,మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి మాజీఎమ్మెల్యే పి ఏ హరి, పాదయాత్ర వాల్మీకి శంకర్, ప్రభావతమ్మ , పెయింటర్ కేశవ, ఆవుల అశోక్, శ్యాంపురం ఆంజనేయులు , సుమో కృష్ణమూర్తి, పూజారి పెద్దన్న, బోయ ఈశ్వరయ్య, మీరు గంటి పెద్దన్న, ఫణి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా గుండుమల జయప్ప జనద్మిన వేడుకలు

**మడకశిర జనవరి 01 ప్రభాతవార్త;**



జయప్పకు కేక్ తినిపిస్తున్న అభిమానులు



అశ్వర్థ రామప్పకు కేక్ తినిపిస్తున్న అభిమానులు

మండల పరిధి లోని గుండుమల గ్రామంలో మరియు శ్రీసాయి రియల్ ఎస్టేట్ కారా ్యలయంలో క్లాస్‌వన్ కాంట్రాక్టర్ గుండుమల జయప్ప జన్మదిన వేడుకలను తెలుగు దేశం నాయకులు అభిమానులు ఘనంగా నిర్వహిం చారు. గుండుమల జయప్ప జన్మది నోత్స వం సంద ర్భంగా కేక్ ను కట్ చేసి స్వీట్లను అంది రికి పంచిపెట్టారు. అనంతరం గుండు మల జయప్పకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. శ్రీసాయి రియల్ ఎస్టేట్ కార్యాలయంలో జన్మదిన వేడుకల అనంతరం అశ్వర్థరామప్పకు ఆయన అభిమానులు ఘనంగా సన్మానించారు.

## త్రివేణి భీమన్న ఆధ్వర్యంలో అయ్యప్ప ఆలయంలో అన్నదానం

### -జనవరి 15 వరకు ఆలయంలో కొనసాగనున్న కార్యక్రమం

**ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త**



అయ్యప్ప మాలదారులకు అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం త్రివేణి ఫర్టిలైజర్స్ యజమాని రాయల భీమన్న ఆధ్వర్యం లో అయ్యప్ప మాలదారులకు అన్నదాన కార్య క్రమం జరిగింది. నవంబర్ 16వ తేదీ నుండి ప్రారంభమైన నిత్యాన్నదాన కార్యక్రమం ఈనెల 15 వరకు కొనసాగుతుందని నిత్యన్నదాన శాశ్విత దాతలుగా చేరడానికి ఎవరైనా 10,116 రూపాయలు, ఒకరోజు అన్నదానికి 3,000 రూపాయలు చెల్లించవచ్చని ఆలయ అన్నదాన సేవా సమితి బాధ్యులు మీనుగ వెంకటేశులు తెలిపారు. నిత్యన్నదాన కార్యక్రమం లో కూరగాయలు, ఆకుకూరలు, పాలు, పెరుగును నున్నా బాలాజీ, మీనుగ లాలుస్వామి, మారుతి తదితరులు అందిస్తున్నారని వివరించారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలు

### -పిల్లలకు మిఠాయిలు పంచిన అంగన్‌వాడీలు



వజ్రకరూరులోని 2వ అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన నూతన సంవత్సర వేడుక దృశ్యం

**ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త**

వజ్రకరూరు మండల కేంద్రంలో ని 2వ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు పిల్లలతో ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్త మంజుల, హెల్పర్ మేరిలు పిల్లలకు మిఠాయిలు పంచి పెట్టారు. కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరుగాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## చిరు వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలి

### -సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జె.మల్లికార్జున

**ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త**



చిరువ్యాపారులతో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకొంటున్న సీపీఐ నాయకులు

చిరు వ్యాపా రులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకో వాలని సీపీఐ పార్టీ నియోజ కవర్గ కార్యదర్శి జె.మల్లికార్జున డిమాండ్ చేశా రు. పట్టణం లోని స్థానిక గవిమఠం ప్రాంగణంలో బుధవారం చిరువ్యాపారులతో కలిసి నూతన సంవత్సర ఆరంభ వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జె.మల్లికార్జున మాట్లాడుతూ పట్టణంలో తోపుడు బండ్లు, రోడ్ల పక్కన కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు విక్రయించుకొంటూ చిరు వ్యాపారులు జీవనం సాగిస్తున్నారని వారికి తగిన ప్రోత్సాహం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్మికులకు లైసెన్సులు, గుర్తింపు కార్డులు ఇచ్చి రాయితీ రుణాలు అందించాలని పోలీసుల వేధింపులను అరికట్టాలన్నారు. ఉరవకొండ పట్టణంలో 100 మందికిపైగా చిరు వ్యాపారులుపై రోడ్లపై వ్యాపారాలను చేసుకొంటూ కుటుంబాలను పోషించుకొంటున్నారని వారి నుండి పంచాయతీ రుసుం వసూళు చేస్తున్నా కనీస సౌకర్యాలు కల్పించడం లేదని వాపోయారు. అనువైన ప్రాంతంలో అన్ని సౌకర్యాలతో మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ వజ్రకరూరు మండల కార్యదర్శి సుల్తాన్, నాయకులు హనుమంతు, సాయి కాయగూరల చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు అయ్యప్పరెడ్డి, ఉపాధ్యక్షులు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

### ఈ నూతన సంవత్సరంలో అందరూ కొత్త జీవితంలో అడుగు పెడదాం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు

**పుట్టపర్తి టౌన్ జనవరి1 ప్రభాతవార్త**

2025 నూతన సంవత్సర వేడుకలు పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సమీపంలోని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ ప్రజల సమక్షంలో నిర్వహించిన 2025 నూతన సంవత్సర వేడుకలను ఎంతో అట్టహాసంగా జరుపుకున్నారు. నియోజవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల నుంచి ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ ,బిజెపి ,జన సేన పార్టీల కుటుంబ సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారికి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలతో పల్లె క్యాంపు కార్యాలయం మారుమోగింది. నియోజకవర్గ ప్రజలందరికీ మాజీ మంత్రి,ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సత్యసాయి జిల్లా అధికారులు , ఉద్యోగులు, సిబ్బంది, పుట్టపర్తి నియోజకవర్గ అన్ని మండలాల ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు,ఇతర అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కి పెద్ద ఎత్తున మొక్కలు, నోట్ పుస్తకాలు బహుమతిగా అందజేశారు. ఈ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ల్లె రఘునాథ్ రెడ్డి, పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, 2025 నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఎంతో ఆనందంతో కొత్త జీవితం లోకి అడుగు పెట్టాలని వారు ఆకాంక్షించారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజా ప్రతినిధులు,మండల కన్వీనర్లు, టీడీపీ ,బిజెపి, జన సేన కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 5న అమరవీరుల స్తూపం ఆవిష్కరణ..!!

### - బెస్తరపల్లిలో ముస్తాబవుతున్న భారీ స్తూపం

### - ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**కళ్యాణదుర్గం, జనవరి 1 ప్రభాతవార్త:**



భూ పోరాట, అమరవీరుల స్మారకంగా బెస్తరపల్లిలో నిర్మించిన స్థూపం

కళ్యాణదుర్గం నియోజకవర్గం లోని కుందుర్పి మండలం బెస్తరపల్లి గ్రామంలో భూ పోరాటంతో పాటు తాడిత పీడిత ప్రజల కోసం పోరాటం చేసిన యోధులకు చిహ్నంగా నిర్మించిన స్థూపాన్ని ఈ నెల 5వ తేదీన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరిస్తున్నట్లు సిపిఐ తాలూకా కార్యదర్శి గోపాల్ తెలిపారు. అమరవీరుల స్తూపంతో పాటు, సిపిఐ కార్యాలయం, గ్రంధాలయం నిర్మించి శత వార్షికోత్సవాలను జరుపుకోవాలనే సంకల్పంతో ఈ స్తూపాన్ని నిర్మించినట్లు తెలిపారు. శిలాఫలకంపై భూ పోరాటంలో భాగస్వాములైన నాయకులతో పాటు ప్రజా పోరాటంలో అమరులైన 130 మంది పేర్లను లిఖించినట్లు తెలిపారు. కళ్యాణదుర్గం ప్రాంతం తీవ్ర కరువు పీడిత ప్రాంతం కావడంతో పాటు పెత్తందారుల ఆధీనంలో ఉన్న వేలాది ఎకరాల భూములను, అలాగే నియోజకవర్గంలో శివాయి జమ భూ పోరాటంతో దశలవారీగా 50వేల ఎకరాలకు పైగా భూమిని పేదలకు పంచిన ఘన చరిత్ర ఇక్కడ లిఖించబడిందని తెలిపారు. కుందుర్పి మండలం బెస్తరపల్లి గ్రామం కేంద్రంగా తొలి ఉద్యమం ప్రారంభమైన నేపథ్యంలో ఈ గ్రామంలో స్మారక స్తూపాన్ని నిర్మించినట్లు తెలిపారు. ఈ గ్రామంలోని ప్రజల భాగస్వామ్యంతో, దాతల సహకారంతో 7.5 ఎకరాలలో పాఠశాల,హాస్టల్ నిర్మాణం చేపట్టి నాడు విద్య బోధనకు శ్రీకారం చుట్టిన ఘనత కమ్యూనిస్టులదేనని అనంతరం ఆ పాఠశాలను నేడు ప్రభుత్వ ఆధ్వర్యంలో విద్య బోధన సాగుతోందని తెలిపారు. నాడు పోరాటం తెలిపిన యోధులను స్మరిస్తూ శత వార్షికోత్సవాల సందర్భంగా అమరవీరుల స్థూపాన్ని ప్రారంభించేందుకు అన్ని హంగులతో సిద్ధం చేశామని. మేధావులు, కవులు , కళాకారులు, సానుభూతిపరులు, పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## బిజెపి పార్టీ బుక్కపట్నం మండల అధ్యక్షులుగా రఫీ ఎంపిక

**కొత్తచెరువు జనవరి 1 ప్రభాతవార్త.**



బిజెపి బుక్కపట్నం మండల అధ్యక్షుడు రఫీని అభినందిస్తున్న నాయకులు

బిజెపి పార్టీ బుక్క పట్నం మండల అధ్యక్షులు గా సిద్ధ రాంపురం రఫీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ సంస్థా గత ఎన్నికలు ను దృష్టిలో ఉంచుకొని మంగళవారం బుక్కపట్నం మండల పరిధిలోనీ పాముదుర్తి గ్రామంలో బిజెపినాయకులు కార్యకర్తలు సమావేశం నిర్వహించారు ఈ సమావేశంకు ముఖ్యఅతిథిగా విశ్వకర్మ అసెంబ్లీ ఇంచార్జ్ మురళి మోహన్ విచ్చేశారు అనంతరం సిద్ధ రాంపురం గ్రామానికి చెందిన రఫీనీ బిజెపిపార్టీ కండువా కప్పి బుక్కపట్నం మండలం బిజెపి అధ్యక్షులుగా నియమించారు ఎన్నికల్లో ఎన్నికల నిర్వహణ అధికారిగా కత్తి రాజారెడ్డి ఎన్నికల సహన నిర్వహణ అధికారిగా శేషాద్రి నాయుడు వ్యవహరించారు ఈ కార్యక్రమంలో బుక్కపట్నం మండలం మాజీ బిజెపి అధ్యక్షులు చెన్నప్ప, కొత్తచెరువు మండల బిజెపి అధ్యక్షులు గంగా నాయుడు, రాజేష్, గంగారం, సునీత గంగమ్మ మునియప్ప తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్ అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లను ధృవీ కరించుకోవాలి

### జనవరి 2 నుంచి 4వ తేదీ లోపు ధ్రువీకరించుకోవాలి.

**కొత్తచెరువు జనవరి 1 ప్రభాతవార్త**

శ్రీ సత్య సాయి జిల్లాలో అన్ని ప్రభుత్వ యాజమాన్య గుర్తింపు పొందిన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కి తెలియ జేయడ మేమనగా మార్చి 2025 లో జరగబోవు ఓపెన్ టెన్త్. ఎస్ఎస్సి ఒకేషనల్, రెగ్యులర్ విద్యార్థులు, మరియు ఫెయిల్ అయిన విద్యార్థులు కి సంబంధించి ఏవైనా శరీర వైకల్యపు పత్రాలు(PH) తప్పనిసరిగా డీఈవో కార్యాలయంలో సమర్పించాలని ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ లాజర్ ఓ ప్రకటనలో తెలిపారు జనవరి 2వ తేదీ నుంచి 4వ తేదీ లోపల తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్, సర్టిఫికెట్స్ పై డీఈవో చేత ధ్రువీకరణ చేసుకోవాలన్నారు ధ్రువీకరణ చేసుకొని ఎడల రాష్ట్ర ప్రభుత్వం పరీక్షల సంచాలకుల విభాగం విజయవాడలో ధ్రువీకరించ కోవాలని ఆయన తెలిపారు.

## షిరిడిసాయి నగర్‌లో ద్విచక్రవాహనం చోరీ

### -ఇంటి ముందు నిలిపి ఉంచగా ఎత్తుకెళ్లిన వైనం

**ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త**

పట్టణంలోని షిరిడి సాయి నగర్‌లో నివశించే గుజిరీ వ్యాపారి శర్మస్ వలీకు చెందిన హోండా ఫ్యాషన్ ప్రో ద్విచక్రవాహనం చోరీకు గురైంది. రోజూ మాదిరిగానే మంగళవారం రాత్రి రోజూ కూడా ద్విచక్రవాహనాన్ని ఇంటి ముందు నిలిపి ఉంచగా బుధవారం తెల్లవారుజామున దొంగలు ఎత్తుకెళ్లారని తెలుస్తోందని బాధితుడు తెలిపారు. ద్విచక్రవాహనం చోరీపై పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేస్తానన్నారు.

## యమ్‌శాండ్, కంకరను ఆంధ్ర నుంచి అనుమతించండి

### - జెడిఎస్ పార్టీ తాలూకు మహాప్రధాన కార్యదర్శి సోగడు వెంకటేష్

**పావగడ, జనవరి 1 ప్రభాతవార్త**

పావగడ తాలూకాకు పక్క రాష్ట్రం నుంచి యమ్ శ్యాండ్, కంకరను తెచ్చుకునేందుకు అనుమతించాలని జెడిఎస్ పార్టీ తాలూకా మహా ప్రధాన కార్యదర్శి సొగడు వెంకటేష్ అధికారులను డిమాండ్ చేశారు. స్థానిక పిడబ్ల్యూడి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. యమ్ శ్యాండ్, కంకర ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ ధరకే లభిస్తుందని ఇక్కడ ప్రజలు ఆంధ్ర నుంచి తెప్పించుకుంటున్నారని సంబంధిత అధికారులు వాటిని అడ్డుకోవడం సరికాదన్నారు. పావగడ తాలూకా చుట్టూ ఆంధ్రప్రదేశ్‌తో సంబంధం కలిగి ఉండడంతో ఇక్కడి ప్రజలు వ్యవహారాలను కూడా ఆంధ్రప్రదేశ్‌తోనే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. స్థానిక క్రషర్ మిషన్ యజమానులు ప్రజలకు అందుబాటులో ఉండరని అంతేకాక అధిక ధరలకు అమ్ముతున్నట్లు తెలిపారు. అవసరమైతే ఎక్కడ తక్కువ ధరకు లభిస్తే అక్కడ తెచ్చుకుంటారన్నారు. తాలూకా ఆంధ్ర సరిహద్దుల్లో ఉండడంతో అధికారులు నియమాలను సవరించి ఇక్కడ ప్రజలకు అనుకూలం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ నుంచి తాలూకాలోని నాగలమడక డ్యాంకు వచ్చే నీటిని పావగడ ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. పావగడ ఆంధ్ర సరిహద్దులో ఉన్నందున సహాయ సహకారాలు అందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆంధ్ర నుంచి యం శ్యాండ్, కంకరను తెచ్చుకునేందుకు అధికారులు అనుమతించాలని మరోసారి డిమాండ్ చేశారు.

## పావగడలో కోరన్గావ్ విజయోత్సవాలు

**పావగడ, జనవరి 1 ప్రభాతవార్త**

పావగడ పట్టణంలో బుధవారం దళిత సంఘాల నాయకులు కోరన్గావ్ అమరవీరుల స్తూపానికి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కోరన్గావ్ విజయోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ.. మహారాష్ట్రలోని కోరన్గావ్ ప్రాంతంలో మెహర్‌లకు పేష్వేలకు మధ్య జరిగిన యుద్ధంలో మెహర్‌లు విజయం సాధించారు. అందుకు జ్ఞాపకార్థంగా జనవరి 1న కోరన్గావ్ విజయోత్సవ దినంగా పాటిస్తున్నట్లు దళిత సంఘాల నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎం.కె.నారాయణప్ప, పెద్దన్న, తిప్పేస్వామి, హనుమంతరాయ, కన్నమేడి కృష్ణమూర్తి, వెటర్నరీ ఉగ్రప్ప, తదితర దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సాయి కాయకూరల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలో ఏఐటీయూసీ అనుబంధ శ్రీ సాయి కాయగూరల సంఘం నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జె.మల్లికార్జున బుధవారం తెలిపారు. సంఘం అధ్యక్షులుగా అయ్యప్పరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఓబులేసు, కోశాధికారులుగా మల్లన్న, కృష్ణ, గౌరవాధ్యక్షులుగా ఓబులేసు, సభ్యులుగా శాంతి, లక్ష్మీదేవి, నిమ్మకాయల మారెక్క, రఫీక్, ఎలమంచి గోపాల్, నారాయణస్వామి, లత్తవరం శ్రీరాములు, పెద్ద అంజనప్ప, చిన్న అంజనప్ప, నిమ్మకాయల వెంకటేశులను ఎన్నుకోవడం జరిగిందని వివరించారు.

## తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు 2025 ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు.

### కళ్యాణదుర్గం ప్రజావేదిక కార్యాలయం నందు ప్రారంభమైన నూతన సంవత్సర వేడుకలు.


**కళాణదుర్గం టౌన్, జనవరి 01 ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు నూతన ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలను కళ్యాణదుర్గం ప్రజావేదిక కార్యాలయం నందు దేవినేని అవినాష్, అమిలినేని యశ్వంత్ చౌదరి లకు శుభాకాంక్షలను తెలియజేసిన తులుగుదూశం పార్టీ నాయకులు, అభిమానులు. నూతన వేడుకలకు ఏర్పాటు చేసిన తులుగు తమ్ముళ్ళు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఒక్కకరిగా ప్రజావేదికకు చేరుకొని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియపరచారు.

## కొత్త సంవత్సరంలో వెలుగులు నింపాలని వీధిలైట్ల ఏర్పాటు

**తాడిపత్రిటౌన్, జనవరి 1 ప్రభాతవార్త**

కొత్త సంవత్సరంలో వెలుగులు నింపాలని టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సోమశేఖర్‌నాయుడు ఆకాంక్షిస్తూ పట్టణ సమీపంలోని జె.సి నాగలక్ష్మమ్మకాలనీ (ఆర్డీటి కాలనీ)లో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి చొరవతో వీధిలైట్లు ఏర్పాటు చేయించారు. కొన్నిచోట్ల వీధిలైట్లు లేకపోవడం, ఉన్నవి వెలగకపోవడం ఇటీవల కాలనీలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పర్యటించినప్పుడు కాలనీవాసులు వీధిదీపాల సమస్యను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే జె.సి వెంటనే వీధిదీపాలు ఏర్పాటుకు ఆదేశించారు. తమ కాలనీలో నెలకొన్న సమస్యను వెంటనే పరిష్కరించినందుకు నూతన సంవత్సరంలో వెలుగులు నింపినందుకు కాలనీవాసులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.



వీధిలైట్ ఏర్పాటు చేస్తున్న దృశ్యం

